AP POSTAL H/RMY/101/2018-20

తెలుగు దినపత్రిక

కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 221 | శనివారం, జనవరి 19, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam



ఎన్టీఆర్ వైద్యసేవ పరిమితి

రూ.5 లక్షలకు పెంపు

కోస్తాఎన్‌కౌంటర్, గుంటూరు : గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పార్కు, వావిలాల ఘాట్ ప్రారంభించారు. ఎన్టీఆర్ సాగర్‌లో సభాపతి కోడెల శివప్రసాద్‌రావుతో కలిసి బోటులో విహరించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లిలో 36 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ ఒక మహానాయకుడు, యుగపురుషుడు అని కొనియాడారు. సత్తెనపల్లికి వన్నె తెచ్చేలా తారకరామసాగర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో ఎన్టీఆర్ హయాంలో బుద్ధుడి విగ్రహం ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే తరహాలో సత్తెనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటైందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రజలు ఎంతో నమ్మకంతో తనను గెలిపించారని, రాష్ట్రానికి భాజపా మేలు చేస్తుందని భావించామన్నారు. కానీ, భాజపా ఆంధ్రప్రదేశ్‌కు నమ్మకద్రోహం చేసిందని మండిపడ్డారు. ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్తే తెలుగుజాతి తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిమితిని రూ. 5లక్షలకు - మిగతా 2లో..

పచ్చదనానికి.. అవినీతి చీడ



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : రాష్ట్రాన్ని హరితాంధ్రగా మార్చాలనే ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వృక్షో రక్షిత రక్షితః... అంటే మొక్కను నాటితే అవి పెద్దదై మనల్ని కాపాడుతుందని దాని అర్థం. పచ్చదనమివ్వడమే కాకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తుంది. వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో చెట్లు ఎంతో కీలకం. భూగర్భ జలాన్ని పెంపొందించాలన్నా చెట్ల పెంపకం తప్పనిసరి. అందుకు ప్రభుత్వం, మొక్కలను నాటే





- జియో టాగింగ్‌తో సర్కార్‌కు బురిడీ
- నిధులు మింగేసిన వైనం - అవినీతిపై విచారణ
- సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామంటున్న ఉపాధి కూలీలు

కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులయ్యేలా చర్యలు చేపట్టింది, ఇందుకోసం ప్రజల్లో చైతన్యం కలిగించేలా, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కానీ ఈ మొక్కలు నాటడం లో కూడా అవినీతి చాపకింద నీరులా పెద్ద ఎత్తున సాగుతోంది. దీనికి నిదర్శనం కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం స్మశానానికి వెళ్లే రోడ్డు కిరువైపులా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు పంచాయితీ పాలకవర్గం వెలుగు ప్రాజెక్టు ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం - మిగతా 2లో..

ఆసీస్ గడ్డపై కోహ్లిసేన డబుల్ ధమాకా!



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా గడ్డపై 2-1తో టెస్ట్ సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించిన టీమిండియా.. మూడు వన్డేల సిరీస్‌ను సైతం 2-1తో నెగ్గి ఈ చారిత్రక పర్యటనను ఘనంగా ముగించింది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన చివరి వన్డేలో కోహ్లిసేన మెరిసింది. లెగ్ స్పిన్నర్ చహల్ బంతితో మాయ చేస్తే.. బ్యాట్‌తో మహేంద్రసింగ్ ధోని(87 నాటౌట్: 114 బంతులు, 6 ఫోర్లు), కేదార్ జాదవ్(61 నాటౌట్ :57బంతులు, 7ఫోర్లు)లు కడవరకు పోరాడి భారత్‌కు విజయాన్నందించారు.

చహల్ మ్యాజిక్

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. చహల్ (6/42) దాటికి 48.4 ఓవర్లలో 230 పరుగులకు ఆలౌటైంది. హ్యాండ్‌స్కోంబ్ (58) అర్ధసెంచరీ మినహా.. అలెక్స్ క్యారీ(5), ఫించ్(14) ఖవాజా (34), షాన్ మార్ష్(39), మ్యాక్స్‌వెల్ (26), రిచర్డ్‌సన్(16), ఫించ్(14), సిడిల్ (10)లు విఫలమయ్యారు. భారత్ బౌలర్లలో చహల్ 6 వికెట్లు తీయగా.. భువనేశ్వర్, షమీలు రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. 231 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు వన్డేల్లో రాణించిన ఓపెనర్ రోహిత్ శర్మ (9) ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. సిడిల్ బౌలింగ్‌లో మార్ష్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ కోహ్లితో శిఖర్ ధావన్ జట్టు స్కోర్‌ను 50 పరుగులు దాటించాడు. ఈ తరుణంలో శిఖర్ (23), స్టోయినిస్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. తర్వాత అనూహ్యంగా నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చిన ఎంఎస్ ధోని వచ్చిరావడంతోనే మ్యాక్స్‌వెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ మ్యాక్సీ జారవిడచడంతో ధోని ఊపిరి పీల్చుకున్నాడు. ధోనితో కలిసి కోహ్లి ఆచితూచి ఆడుతూ.. మూడో వికెట్‌కు 54 పరుగులు జోడించాడు. అనంతరం కోహ్లి(46) కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి అర్ధశతకాన్ని చేజార్చుకున్నాడు.

ధోని 'హ్యాట్రిక్'!

కేదార్ జాదవ్‌తో ధోని జాగ్రత్తగా ఆడాడు. ఈ క్రమంలో ధోని 74 బంతుల్లో 3 ఫోర్లతో కెరీర్‌లో 70వ అర్ధ సెంచరీతో ఈ సిరీస్‌లో హ్యాట్రిక్ సాధించాడు. తొలి రెండు వన్డేల్లో ఈ జార?ండ్ డైనమైట్ అర్ధసెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఎప్పటిలానే ఎలాంటి సంబరాలు లేకుండా మరుసటి బంతికి ధోని సిద్ధమయ్యాడు. ఇక ధోనికి మద్దతుగా జాదవ్ కూడా ఆచితూచి ఆడుతూ హాఫ్ సెంచరీ పూర్తి - మిగతా 2లో..



ప్రతి ఉద్యోగి ఓటుహక్కు వినియోగించుకోవాలి

కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ : ఓటర్ల అవగాహన ఫారమ్ ను ప్రారంభించిన కలెక్టర్ కార్తి కేయ మిశ్రా. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలోని ఉద్యోగుల ఓటుహక్కు పై పూర్తి అవగాహన కలిగి, ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలక్టరు కార్తి కేయ మిశ్రా సూచించారు. శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్లోని విధాన గౌతమి హాల్లో జిల్లా స్థాయి ఓటు అవగాహన ఫారమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, బాధ్యతగల పౌరులుగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కలక్టరు సూచించారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు తమ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో ఓటరు అవగాహన ఫారమ్లను ఏర్పాటు చేసి వచ్చే పది రోజుల్లో విస్తృత స్థాయిలో ఓటుహక్కు పై అవగాహన కల్పించాలని అన్నారు. - మిగతా 2లో..

ఖాకీ క్రౌర్యం

- టిఫిన్ సెంటర్ వద్ద వన్‌టౌన్ ఎస్ఐ విశ్వరూపం
- యువకుడిని చావబాదిన వైనం
- ఎమ్మెల్సీ కేసుకు వెళ్ళినా ఆగని వేధింపులు


వార్త 2లో..

కేటీఆర్ వస్తే అంత ఉలికెందుకో

టిడిపి నేతల తీరు శోచనీయం : రౌతు



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : దేశంలో కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలను ఏకం చేస్తున్న క్రమంలో భాగంగా జగన్‌ని టిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిస్తే తెలుగు వారి ఆత్మగౌరవం మంటగలిసిపోయినట్లు టిడిపి మంత్రులు నాయకులు మాట్లాడ్డం శోచనీయమని వైఎస్సార్ సిపి నగర కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు విమర్శించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఎన్నికల ముందు టిఆర్ ఎస్‌తో పొత్తు కోసం తహతహలాడిన చంద్రబాబు తీరా ఆపార్టీ వద్దని చెప్పడంతో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారని,ఇదే విషయం అసెంబ్లీ - మిగతా 2లో..



21న పవన్ సమక్షంలో జనసేనలో చేరిక : డాక్టర్ ఆకుల

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ ఈనెల 21న జనసేనలో చేరబోతున్నారు. విజయవాడలో పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. రాజమండ్రి వివి గార్డెన్స్ లో జనసేన పార్టీ శ్రేణులతో శుక్రవారం ఆయన సమావేశం అయ్యారు. డాక్టర్ ఆకుల సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, మాజీ ఎంపీ గిరజాల వెంకట స్వామి నాయుడు, జనసేన నాయకులు మేడా గురుదత్త - మిగతా 2లో..

21న పవన్ సమక్షంలో జనసేనలో చేరిక : డాక్టర్ ఆకుల

ప్రసాద్, అనుశ్రీ సత్యనారాయణ, గంటా స్వరూపరాణి,తదితరులు పాల్గొన్నారు. సమావేశం లో డాక్టర్ ఆకుల మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌తో భేటీ అయినపుడు కొన్ని విషయాలు మాట్లాడామని, అయితే టికెట్ ఇస్తేనే వస్తానన్న కండిషన్ ఏదీ పెట్టలేదని స్పష్టం చేసారు. ఎవరికీ టికెట్ ఇచ్చినా విజయం కోసం క ృషి చేయాలన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 21న జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

ఆసీస్ గడ్డపై కోహ్లిసేన డబుల్ ధమాకా!

చేసుకున్నాడు. 52 బంతుల్లో 5 ఫోర్లతో కెరీర్‌లో మూడో హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో కొంత ఉత్కంఠ నెలకొనినా.. ధోని, జాదవ్‌లు బౌండరీలు బాదడంతో భారత్ నాలుగు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆసీస్ బౌలర్లలో రిచర్డ్సన్, సిడిల్, స్టోయినిస్‌లకు తలో వికెట్ దక్కింది. ఇక ఈ మ్యాచ్ ప్రారంభంలో వరణుడు కొంత టెన్షన్ పెట్టడంతో ఆటకు కాసేపు అంతరాయ కలిగింది. ఆరు వికెట్లతో చెలరేగిన చహల్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించగా.. సిరీస్‌లో హ్యాట్రిక్ హాఫ్ సెంచరీలతో రాణించిన ధోనికి మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ దక్కింది.

ఈ పండగ అంతా కడియం పూలవానలోనే



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : ఈ సంక్రాంతి పండుగ అంట గోదావరి తీరాన కడియం నర్సరీల్లో గడపడం ఎంతో ఆనందంగా ఉందని సినీ తారాగణం పేర్కొన్నారు ఇంతకుమించిన సినీ ప్రైమ్ హీరో సతీష్ గోపిక గోదావరి రెండో హీరో కళ్యాణ్ బుల్లితెర నటి శ్రీలేఖ గురువారం కడియం పల్లా వెంకన్న నర్సరీని సందర్శించారు నర్సరీ రైతులు పల్లా సుబ్రహ్మణ్యం, పల్లా గణపతి ,పల్లా సత్తిబాబు వారికి స్వాగతం పలికి నర్సరీ లోని పలు రకాల మొక్కలను గురించి వివరించారు. రకరకాల పూల పండ్ల మొక్కలను మధ్య గడుపుతుంటే ఎంతో హాయిగా ఉందన్నారు తమకి కడియం నర్సరీలు షూటింగ్ అంటే చాలా ఇష్టం అన్నారు పర్యావరణ కు ఆయువు పట్టేనా కడియం నర్సరీలు క ృషిని అందరూ అభినందించాలని దేశానికి రైతులు వెన్నెముక అని వారు పేర్కొన్నారు ఇంత అందమైన ప్రాంతాన్ని తాము ఎక్కడా చూడలేదన్నారు దేశానికే కడియం నర్సరీలు ఒక ఆభరణం అని వారు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : కడియం మండలంలోని దుళ్ళ జెడ్పి పాఠశాల 1991-92లో పదవ తరగతి చదివిన 65 విద్యార్థుల గురువారం ఒక చోట కలిశారు 26 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకుని వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువు లతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడిగా గడిపారు ఒకరితో ఒకరు సెల్ఫీలు తీసుకుంటూ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయుల విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య తోనే ప్రతి ఒక్కరూ అభివ ృద్ధి ముడిపడి ఉందన్నారు ఇందులో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాల అవసరమైన ఫర్నిచర్ను ప్రధానోపాధ్యాయులు బి సుధ ఆనంద కు అందించారు అనంతరం గురువులైన అనంత శాస్త్రి విజయ్ కుమార్ గొడవర్తి సత్య నారాయణమూర్తి వెంకటరెడ్డి రామ్ మాస్టారు పుల్లజీ రాఘవ రాజు సంతోషి సుబ్బలక్ష్మి తదితరులను జ్ఞాపకాలతో సత్కరించారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : బాల్య దశ నుంచి విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదర్శ రైతు డాక్టర్ సత్తి భాస్కర్ రెడ్డి (కంద రెడ్డి) తెలిపారు. కడియం మండలం లోని దుళ్ళ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు క్రికెట్ లో దూల జట్టు విజయం సాధించగా కబాడీ విజేతగా మండపేట జట్టు నిలిచింది ఆయన చేతుల మీదగా ట్రోఫీ లను అందజేశారు అనంతరం దాత సత్తి భాస్కర్ రెడ్డి ని పాఠశాల యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు మూడేళ్లుగా ఆటలపోటీలు నిరాటంకంగా కొనసాగిస్తున్న నిర్వాహకుడు ముళ్లపూడి దుర్గా ప్రసాద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ చిట్టూరి అమ్మిరాజు దూడల నాగేశ్వరరావు ఎంపీటీసీ సభ్యుడు తోకల వీర వెంకట్రావు కామిరెడ్డి గాంధీ కట్టుంగ నాగరాజు, ముమ్మిడి దేవి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏజన్సీలో మరో మిస్టరీ మరణం..

- గుర్తుతెలియని మృతదేహం లభ్యం



కోస్తా ఏన్ కౌంటర్, రంపచోడవరం ప్రతినిధి : రంపచోడవరం మండలం గాంధీ నగరం సరిహద్దు గ్రామమైన చిన్న గెద్దాడ గ్రామం మధ్య దశ మెట్ట కొండపై 25 సంవత్సరాల నుండి 40 సంవత్సరముల వయసు , ఎత్తు 5, 6 అడుగులు గల గుర్తుతెలియని మగ మ ృతదేహం లభ్యమైంది. మ ృతదేహాన్ని ప్రస్తుతం ఉన్న పరిస్దితి ని బట్టి చూస్తే సుమారు వారం రోజులు క్రితం చనిపోయి ఉండవచ్చు అని తెలుస్తుంది. తల బాగం వేరై ఉంది. కుక్కలు కానీ ఇతర జంతువులు కానీ మ ృతుడి శరీర బాగాలను పీక్కు తిన్నట్లు గా మ ృతదేహం ఉంది. తల బాగం కేవలం పుర్రె మాత్రమే ఉంది. దగ్గర లోని చెట్టు కు త్రాడు వేలాడుతు ఉంది...దీన్ని బట్టి మ ృతుడు ఇక్కడ కు వచ్చి ఆత్మహత్య కు పాల్పడ్డాడా లేక ఎవరైనా చెట్టుకు ఉరి వేసి హత్య చేశారా అన్నది మ ృతుడి వివరాలు తెలిస్తే కానీ చెప్పలేని పరిస్దితి... ఈ మ ృతదేహం ఒంటిపై లేత పసుపు రంగు లాల్చి పైజామ ధరించి ఉన్నాడు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు రంపచోడవరం పోలీసు వారిని సంప్రదించవలసినదిగా కోరుచున్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సెల్ : 94 40900761 సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సెల్ నెంబర్: 9440900762 ల్యాండ్ నెంబర్ 08864 2435 33 గల నెంబర్లకు తెలియజేయాలని ఒక ప్రకటన లో కోరారు.

స్మార్ట్ సిటీలో స్వచ్ఛ పర్యవేక్షణ బృందం పర్యటన

కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ సిటీ : స్వచ్ఛ సర్వేక్షణ పర్యవేక్షణ బృందం కాకినాడలో పర్యటిస్తున్నారు. కాకినాడలో వివిధ ప్రాంతాలలో శుభ్రతను పరీక్షిస్తారు. వీరికి ఢిల్లీ నుండి ఇచ్చిన వచ్చిన ఆదేశాల మేరకు నగరం అంతా పర్యటించి సేకరించిన వివరాలను దేశంలోని స్వచ్ఛ సర్వేక్షన్ నగరాల్లో అన్ని నగరాలకు ర్యాంకింగ్ ఇస్తారు గత సంవత్సరంలో మన కాకినాడ 48 సాధించింది ఈ సంవత్సరం మన అధికారుల కృషికి ఏ ర్యాంకు వస్తుంది వేచి చూడాలి.

పచ్చదనానికి.. అవినీతి చీడ

వారికి అప్పజెప్పింది. ఇందులో ఉపాధి హామీ కూలీలు ద్వారా మొక్కలు నాటించి మూడు సంవత్సరములు వాటి పోషణ చేయాలని పంచాయతీ తీర్మానించింది.దీనికి సంబంధించి కొవ్వాడలో ఇద్దరికి ఈ పనులను అప్పజెప్పారు. అయితే ఉపాధి హామీ కూలీలతో పనులు చేయించుకుని వారికి డబ్బులు ఇవ్వకుండా ఎగవేశారని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. అయితే మొక్కలు వేసి మూడు సంవత్సరాలు అయినా వాటి సంరక్షణ చేయకుండా ఒక్క మొక్క కూడా ఎక్కడా లేదని కానీ వాటికి జియో ట్యాగింగ్ చేసి ప్రతి సంవత్సరం బిల్లులు చేసి సొమ్ము చేసుకుంటున్నారు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఈనెల తొమ్మిదో తేదీన విచారణ చేపట్టారు. విచారణలో



18వ తేదీన డబ్బులు ఉపాధి కూలీలకు చెల్లిస్తామని అంగీకరించి శుక్రవారం డబ్బులు చెల్లించకుండా పంచాయితీకి తెలియపరచ కుండా మరల మొక్కలు నాటే కార్యక్రమం ప్రైవేటు వ్యక్తులకు చేపట్టారు. దీంతో ఉపాధి హామీ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేసి సోమవారం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి బి.గోవిందరాజులుని వివరణ కోరగా.. ఈ నెల 9వ తేదీన విచారణ జరిపించామని విచారణలో 18వ తేదీ లోపు ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లిస్తానని ఏపీఎం హామీ ఇచ్చారన్నారు. అయితే శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కి తెలియపరచ కుండా మొక్కలు నాటే కార్యక్రమం ప్రైవేటు వ్యక్తులతో చేయిస్తున్నారని దీనికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వెలుగు పి.డి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

కేటీఆర్ వస్తే అంత ఉలికెందుకో

సాక్షిగా కూడా చంద్రబాబు చెప్పారని ఆయన పేర్కొన్నారు. వాళ్ళు చేస్తే సంసారం ఎదుటి వాళ్ళు చేస్తే ఏదో జరిగిపోయిందన్న చందంగా గగ్గోలు పెట్టడం శోచనీయమన్నారు. రాష్ట్రాన్ని విభజించి కాంగ్రెస్ అన్యాయం చేస్తే, ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి బిజెపి మోసం చేసిందని అందుకే ఈ రెండు పార్టీలకు వ్యతిరేకంగా ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ చెప్పడంతో చూద్దాంలే అని చెప్పిన జగన్ పై టిడిపి వాళ్ళు విమర్శలు చేయడం దారుణమని రౌతు పేర్కొన్నారు. మొన్నటి దాకా బిజెపితో, ఇప్పుడు కాంగ్రెస్ తో అంటకాగుతున్న టిడిపి వాస్తవాలను దాచిపెట్టి వైసిపిని నిందించడంలో అర్థం లేదన్నారు. హైదరాబాద్ లోని సెటిలర్స్ కూడా టిడిపిని తిరస్కరించి,టిఆర్ ఎస్ కి మంచి మెజార్టీ ఇచ్చారని,అయినా ఇంకా ప్రాంతీయ భేదాలతో చిచ్చుపెట్టేలా టిడిపి మంత్రులు మాట్లాడ్డం దారుణమని ఆయన పేర్కొంటూ అసలు మంత్రి పదవిలో ఉన్నవాళ్లు ఇలా మాట్లాడితే ఎలాగన్నారు. నిజానికి ఇలా రెచ్చగొట్టేలా మాట్లాడినందుకు ప్రభుత్వాన్ని రద్దు చేయాలనీ ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణా ఉద్యమ సమయంలో ఆంధ్ర వాళ్ళని కేసీఆర్ దూషించినట్లు ఇప్పుడు టిడిపి వాళ్ళు గుర్తుచేస్తున్నారని, అయితే అవన్నీ అయ్యాకే కదా, కేసీఆర్ ని అమరావతికి ఆహ్వానించి, శిలాఫలకం పై కూడా పేరు వేశారని,కేసీఆర్ యాగం చేస్తే వెళ్లి ప్రదక్షిణాలు చేసారని ఆయన గుర్తుచేశారు. ప్రజలు ఇవన్నీ మర్చిపోయారని అనుకుంటే ఎలాగన్నారు. మార్గాని భరత్ మాట్లాడుతూ ఇవాల్టి వరకూ ప్రత్యేక హోదా నినాదం సజీవంగా ఉందంటే అందుకు జగన్ కారణమన్నారు. హోదా కన్నా ప్యాకేజి మంచిదని అప్పట్లో చంద్రబాబు పదేపదే చెప్పారని, హోదాకోసం ఉద్యమించిన వారిపై కేసులు కూడా పెట్టారని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రాంతీయ పార్టీలను ఏకంగా చేయాలన్న ప్రయత్నాన్ని జగన్ స్వాగతిస్తే టిడిపి గగ్గోలు పెట్టడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ వైసిపి కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్, నగర వైసిపి అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్,వైసిపి ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిల రెడ్డి, పోలు విజయలక్ష్మి, గుత్తుల మురళీధర్, బొంతా శ్రీహరి,మజ్జి నూకరత్నం,పిల్లి నిర్మల, కానుబోయిన సాగర్, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి ఓటు హక్కు వినియోగించుకోవాలి

దీని కోసం ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని ఆయా కార్యాలయాల్లో నియమించాలని అన్నారు. జిల్లాలోని బ్యాంకులు, రక్షణ వ్యవస్థలోని, కార్యాలయాల్లో కూడా ఈ అవగాహన జరగాలని అన్నారు. ప్రతి పౌరుడు తమ ఓటు వివరాలను ముందుగా తెలుసుకోవడం ద్వారా ఎన్నికల సమయంలో ఓటింగ్ సులభతరం అవుతుందని కలక్టరు అన్నారు. పౌరులు తమ ఓటు నమోదు వివరాలను తెలుసుకోవడానికి 1950 టోల్ ఫ్రీ నెంబరును కూడా అందుబాటులో ఉంచారని, దీని ద్వారా తమ ఓటు నమోదు వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఒకవేళ ఓటరుగా నమోదు కాని పక్షంలో ఆన్ లైన్ ద్వారా కూడా ఫారమ్-6ను సమర్పించవచ్చని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా 40 లక్షల ఓటర్లు కలిగి రాష్ట్రంలో అతి పెద్ద జిల్లాగా వుందని, అదే విధంగా అర్హులైన ఓటర్లను నమోదు చేయడం ద్వారా జనాభా ఓటర్ల నిష్పత్తి 730కు చేరిందని, ఈ నిష్పత్తి సరైనదని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఎఈఆర్వోలు తమ పరిధిలో విస్తృత స్థాయిలో ఓటర్ల అవగాహన సదస్సును ఫారమ్ల ద్వారా నిర్వహించాలని ఆదేశించారు. అంతకు ముందు ఓటర్ల అవగాహన పై ప్రచురించిన రెండు కరపత్రాలను కలక్టరు అవిష్కరించారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడిఏ పీఓ నిషాంత్ కుమార్, రాజమహేంద్రవరం కమిషనర్ సుమిత్ కుమార్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యసేవ పరిమితి రూ.5 లక్షలకు పెంపు

పెంచుతున్నామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్తున్నామని అన్నారు. కేంద్ర హోంమంత్రి ఈ రోజు కడపలో పర్యటిస్తున్నారని, హోదా విషయంలో మోసం చేసి మళ్లీ ఎందుకు వచ్చారని చంద్రబాబు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

ఖాకీ క్రౌర్యం

- టిఫిన్ సెంటర్ వద్ద వన్‌టౌన్ ఎస్ఐ విశ్వరూపం
- యువకుడిని చావబాదిన వైనం
- ఎమ్మెల్సీ కేసుకు వెళ్ళినా ఆగని వేధింపులు

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం క్రైం : ఖాకీ క్రౌర్యానికి ఒక యువకుడు చావు దెబ్బలు తిన్నాడు. టిఫిన్ తినడానికి వెళ్ళిన పాపానికి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళి మరీ అత్యంత దారుణంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రాజమండ్రి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న విశ్వనాథం అమానుషంగా ప్రవర్తించారని వాపోతున్నాడు. వివరాల్లోకి వెళితే.. కోటగుమ్మం ప్రాంతానికి చెందిన కడియం మృత్యుంజయరావు మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో భారత బొమ్మల వద్ద తన స్నేహితులతో కలసి టిఫిన్ తినడానికి వెళ్ళాడు. ఇంతలో అక్కడికి రాత్రి బందోబస్తు నిమిత్తం వన్‌టౌన్ ఎస్ఐ విశ్వనాథం వచ్చినట్లు బాధితుడు మృత్యుంజయరావు చెబుతున్నారు. పోలీసులు అక్కడికి వచ్చి హడావుడి చేయడంతో అక్కడున్న యువకులు చెల్లా చెదురయ్యారు. మృత్యుంజయరావు కూడా నడుచుకుంటూ వెళుతుండగా.. ఎస్ఐ విశ్వనాథం పిలిచి తీవ్రంగా కొట్టినట్లు బాధితుల ఆరోపణ. చెంపపై కొట్టడమే కాకుండా తీవ్ర పదజాలంతో దుర్భాషలాడి మృత్యుంజయరావును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా అనేక విధాలుగా దుర్భాషలాడి లాఠీలతో సైతం కొట్టినట్లు మృత్యుంజయరావు చెబుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మృత్యుంజయరావు సోదరుడు, స్నేహితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళారు. అయినప్పటికీ ఎస్ఐ విశ్వనాథ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వచ్చిన వారిపై కూడా పోలీస్ ప్రతాపాన్ని చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. మృత్యుంజయరావు తన స్నేహితులతో కలసి వచ్చిన కారు తాళాలు





లాక్కోవడమే కాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేస్తామని, అన్నీ ఒప్పుకోవాలంటూ బెదిరించినట్లు తెలుస్తోంది. పోలీస్ స్టేషన్‌లో కూడా తీవ్రంగా కొట్టడంతో ఉదయం దీనిపై ఫిర్యాదు చేసేందుకు బాధితుడు మృత్యుంజయరావు సిద్ధమయ్యాడు. ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి ఎమ్మెల్సీ కేసు నమోదు చేయించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో స్థానిక చర్చిపేట వద్ద ఇద్దరు కానిస్టేబుళ్ళు ఆపి మృత్యుంజయరావును కొట్టడమే కాకుండా బెదిరించినట్లు కూడా బాధితుడు చెబుతున్నాడు. ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి తనను ఎస్ఐ విశ్వనాథ్ తీవ్రంగా కొట్టిన గాయాలకు సంబంధించి చికిత్స తీసుకోవడానికి బాధితుడు ప్రయత్నించాడు. అయితే ఎస్ఐపై ఫిర్యాదును అక్కడి ఔట్ పోస్ట్ పోలీసులు స్వీకరించడానికి ముందుకు రాలేదు. నగరంలోని కొందరు పెద్దమనుషులను ఆశ్రయించి వారి ద్వారా తన సమస్యను పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు మృత్యుంజయరావు ప్రయత్నించాడు. ఎస్ఐ విశ్వనాథ్‌పై కేసు నమోదు చేసేందుకు వన్‌టౌన్ పోలీసులు ముందుకు రాకపోవడంతో బాధితుడు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నాడు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



కోస్తాఎన్‌కౌంటర్, ఆకివీడు : పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం బడుగు బలహీనవర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే వేటుకు రెండు శివరామరాజు అన్నారుశుక్రవారంఉండి పార్టీ కార్యాలయం వద్దఎన్టీఆర్ ఇరవై మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అంటూ వచ్చిన ఎన్టీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారుజనతా వస్త్రాలు పక్కా గ ృహాలురెండు రూపాయల కిలో బియ్యం పింఛన్లు వంటి పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేశారని గుర్తుచేశారుఅదే విధంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు నాయుడుకు అందరూ అండగా నిలవాలని కోరారు అనంతరం వ ృద్ధులకు రెండు వందల పైగా దుప్పట్లను పంపిణీ చేశారుఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్ ఏఎంసీ ఛైర్మన్ సాగిరాజుసాంబరాజు వైస్ ఛైర్మన్ జుత్తిగ నాగరాజుఎంపిపి దలియా లక్ష్మి ముదునూరి రామక ృష్ణంరాజు పొత్తూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

అవినాష్ నియామకం పట్ల బోళ్ళ హర్షం



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : తెలుగు యువత ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా దేవినేని అవినాష్ నియమితులు కావడం పట్ల తూర్పుగోదావరి జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకట రమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినాష్ నియామకం యువతలో నూతనోత్తేజాన్ని నింపుతోందని అన్నారు. అవినాష్ సారధ్యంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు, మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు యువత మరింత ఉత్సాహంతో పని చేస్తుందని ఆయన చెప్పారు. అవినాష్ నియామకం పట్ల రాజోలు పట్టణ తెదేపా అధ్యక్షులు బేతినీడి శ్రీను, కార్యదర్శి మానేపల్లి బాలాజీవేమా, రాజోలు మండల తెలుగుయువత అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆరుమిల్లి భాను సుధాకర్, బిసి యువ నాయకులు కేతా శ్రీనివాస్, కాండ్రేగుల రాము తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వాడవాడలా ఎన్టీఆర్‌కు ఘన నివాళి





కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : దివంగత నేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీ"శే" శ్రీ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకులు చాలా అట్టహాసంగా నిర్వహించారు. తోలుత స్దానిక కోటిపల్లి బస్టాండ్ దగ్గర ఉన్న అన్న ఎన్.టి.ఆర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం నగర తెలుగు దేశం పార్టీ కార్యలయం వద్ద అన్న గారి విగ్రహనికి పూలమాలతో నివాళ్ళర్పించి అనంతరం పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యేయర్ పంతం రజనీశేషసాయి,వాసిరెడ్డి రాంబాబు, శంకరరావు, నందమూరి ఫ్యాన్స్ అధ్యక్షుడు గోరైల రమణ, నక్కాచిట్టిబాబు,"ెడ్డి మణి, కురగంటి సతీష్, మజ్జి పద్మావతి,కోసూరి చండీప్రియ,రెడ్డి పార్వతీ, సింహ నాగమణి,తలారి ఉమాదేవి, కోయ్యాన కుమారి,ద్వారా పార్వతీ,గోందేశి మాదవి,కిలపర్తి శ్రీను,కోరుమిల్లి శేఖర్,మజ్జిరాంబాబు,మానుపాటి తాతరావు,కోమ్మ శ్రీను,చాన్ భాషా, ఇన్నమూరి రాంబాబు, బెజవాడ రాజ్ కుమార్, పల్లసాయి,బూర దుర్గ రావు, శీలం గోవింద్, చిన్నారి ఉమా,కరగాని వేణు,పెనుగొండ విజయ బారతి రామకృష్ణ, అరిగెల బాబు,మర్రి దుర్గ శ్రీనివాస్, మళ్ళ వెంకట రాజు, కంటిపూడి పద్మావతి శ్రీనివాస్, పాలవలస వీరభద్రం,మురుకుర్తి రవియాదవ్,అడ్డగర్ల ఆనంద్,రాయి అప్పన్న, దాలిపర్తి వేమన,ఏలూరి వెంకటేశ్వర రావు, కోప్పిశెట్టి చిన్ని, కానుమిల్లి వెంకన్నదోర, షేక్ సుభాన్, బుడ్డిగ రాధ, ముప్పన రుద్ర,జక్కంపూడి అర్జున్,యస్.ఏ కరీమ్, సూరంపూడి శ్రీహరి, కర్రి రాజబాబు, టి.వి రాము, గెదెల సత్తి బాబు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగువాడి పౌరుషాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన కధానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కొనియాడారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల వద్ద జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశం ప్రజలపై ఢిల్లీ పెద్దలు చేస్తున్న అఘాయిత్యాలను తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిని మహోన్నత వ్యక్తి రామారావు అని గుర్తు చేశారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని పెంచారని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే అధికారం లోకి వచ్చిన రామారావు ప్రజా ఆమోధ్యయోగ్యమైన అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అందరి మన్ననలు పొందారన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, మద్య పాన నిషేధం, మహిళలకు ఆస్తి హక్కు వంటి అనేక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆయన బాటలోనే నడుస్తూ.... ఆయన రాజకీయాన్ని ఉనికి పుచ్చుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు చరిత్ర సృష్టిస్తున్నారని తెలిపారు. ఎవరికీ సాధ్యం కానీ... దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా 13 రకాల పింఛన్లను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీతోనే ఉండే బీసీల కోసం ఆదరణ పథకం అమలు చేస్తున్నారని, అలాగే బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సీడీపై రుణాలు ఇస్తున్నారన్నారు. ఈ నెల 27వ తేదీన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న జయహో బీసీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తెలుగు జాతి గొప్ప తనాన్ని రాజకీయం, సినీ హీరోగా ప్రపంచానికి చాటి చెప్పి చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. చలనచిత్ర రంగంలో, రాజకీయ రంగం లో తిరుగులేని రారాజుగా ఎన్టీఆర్ నిలిచారని, తెలుగుజాతి సత్తాను ప్రపంచంలో నలుదిశలా చాటిచెప్పారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు క షి చేయాలని, సిఎం చంద్రబాబుకు అండగా నిల వాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసా పత్రాలను అందచేశారు. అమ్మా సేవా సమితి వారు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే గౌతమీ జీవకారుణ్య సంఘంలోని వృద్ధులకు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి రెడ్డి మణేశ్వరరావు, కార్పొరేటర్లు కదలి రామకృష్ణ, తలారి ఉమా, కొమ్మా శ్రీను, బెజవాడ రాజ్‌కుమార్, మర్రి దుర్గా శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కురగంటి సతీష్, బొమ్మనమైన శ్రీనివాస్, మానే దొరబాబు, నాయకులు రెడ్డి రాజు, కుడిపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, పితాని కుటుంబరావు, కడితి జోగారావు, కరగాని వేణు, తలారి భగవాన్, బుడ్డిగ రాధ, పెనుగొండ రామకృష్ణ, రాజేంద్ర, వి వాసు, ఈతలపాటి కృష్ణ, సాయి, నీలాపు వెంకటేశ్వరావు, జక్కంపూడి శ్రీరంగనాయకులు, పస్‌కె కరీమ్, షేక్ సుభాన్, హక్కు, రాము, నల్లా రామాంజనేయులు, మళ్ల రాజు, బిక్కిన రవి, మహబూబ్ ఖాన్, మళ్ల చిన్ని యాదవ్, జోగి నాయుడు, సంసాని ప్రసాద్, రెడ్డి సతీష్, రవి యాదవ్, ఉప్పులూరి జానకీ రామయ్య, ఉమామహేశ్వరరావు, గొర్రెల రమణి, తురకల నిర్మల, నక్కా దేవి, ఎలక్ట్రికల్ సత్యనారాయణ, ఆశపు సత్యనారాయణ, నేమాని శ్రీను, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రమేష్ కిషోర్, ఆర్‌ఎంఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని ఎం పి టి సి సభ్యులు కొండేటి నాగేశ్వరరావు, సూరంపూడి సత్యనారాయణ, టిడిపి మండల అధికార ప్రతినిధి పి శ్రీనివాస్ అన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం అంగంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా విజయనగరం ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ నెక్కంటి బాలకృష్ణ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు .ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు .అనంతరం మండపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొనేందుకు నాయకులు ,కార్యకర్తలు తరలి వెళ్లారు .కార్యక్రమంలో ఏఎంసి ఉపాధ్యక్షులు గుడిమెట్ల బాల గంగాధర రామ్మోహన్రావు,, నీటి సంఘం అధ్యక్షులు త్రిపుర శెట్టి నాని ,ఎస్ కృష్ణ బూత్ స్థాయి కార్యకర్తలు, టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో..

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్టీఆర్ వర్ధంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలో స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరుపుల రాజా ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర రాజకాయలకు తనదైన శైలిలో రాజకీయాలకి తెరలేపరన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలుకు, అభిమానులుకు మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ, కౌన్సిలర్ లు సుంకర రాంబాబు, బూర్లు సత్తిబాబు, గొడుగు నాగేంద్ర, ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సుబ్బరాజు, పర్వత సురేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో..

ఎన్టీఆర్ అంటే వ్యక్తి కాదని ఓ వ్యవస్థ అని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాతనట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవారికి కిలో బియ్యం 2రూపాయలకే అందించిన ఘనత ఒక్క ఎన్టీఆర్ దే అని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సుంకవల్లి సాయి, గన్నమని బాలరాజు, చిర్రి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మాతంశెట్టి ఖాదర్ బాబు, కక్కిరాల ఉపేంద్ర, ధనంజయరావు, యాంద్ర రాజేంద్ర, అమూజూరి సత్యనారాయణ, పి.హెచ్.సి డాక్టర్. ఎస్.కె హిమాంభి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడియంలో..

కడియం గ్రామంలో దేవిచౌక్ సెంటర్ నందు ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు ఎవరి కారణంగా అయితే కోట్లాది జీవితాలలో వెలుగు నిండుతుందో ఎవరి కారణంగా అయితే చరిత్ర పునీతమవుతుందో అలాంటి మహనీయుడిని కారణజన్ముడు అటువంటి తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఎన్.టి.ఆర్ అని ఆయన స్మృతికి నివాళులర్పించలని ఎన్.టి.ఆర్ ఆశయసాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు మార్గాని లక్ష్మీ సత్యనారాయణ అన్నారు. అనంతరం ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా జోహర్లు అర్పించి, ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పళ్ళు,రొట్టెలు పంపిణీ అనంతరం వృద్దులకు దుస్తులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలుగుబంటి రాఘురం,వెలుగుబంటి సత్య ప్రసాద్,పాలపర్తి ప్రకాష్ కుమార్,సూరపురెడ్డి చీన వీరస్వామి, పాటంశెట్టి సూర్య చంద్రరావు,గుత్తుల హరి ప్రసాద్, షేక్ సలీం, వారా రాము,అనసూరి గోవింద్, నేలపుడి కింగ్,తాడాల వీరన్న, నాగిరెడ్డి శివాజీ, జల్లి కృపారావు,ముత్తాబత్తుల విజయ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్లో..

మండలంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుసిని మహారాజు కీర్తిశేషులు విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు 23 వ వర్ధంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం లోని శ్రీనివాసపురం గ్రామం లో గల ఎన్టీఆర్ విగ్రహానికి టీ ఎన్ ఎస్ ఎఫ్ జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శ్యామ్ చంద్ర శేషు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలికే వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే గ్రామ పార్టీ నాయకులు, కేదాసు అర్జునరావు, జజ్జవరపు శ్రీను జొన్నకుటి శ్రీను, పొల్నాటి సత్యనారాయణ, రాగాని శ్రీను, తాడిగడప గంగరాజు, రాగాని రామచంద్రరావు తడికల దావీదు, పాండురాజు మొదలైన వారంతా నివాళులు అర్పించారు అనంతరం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పింఛన్లు 10 రెట్లు పెంచిన సందర్భంగా వృద్ధులతో కలిసి ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రిగా రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ తెలుగువారికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారకరామారావు అని ఆయన ఏ రంగంలో అయినా రారాజు అని పేదవాడికి అన్నం పెట్టి ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్టీర్ అని, ఆయనకు ఈ సారైనా కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ రాష్ట్ర ప్రగతి ఇలానే కొనసాగలంటే మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు కొనసాగాలని అందుకు అందరూ శక్తి వంచన లేకుండా పనిచేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.

లక్కవరంలో..

లక్కవరం లో నందమూరి ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు నివాళులర్పించారు అనంతరం పది నిమిషములు మౌనం పాటించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ సెక్రటరీ రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదలకు చేసిన మహిళలు మరువలేనివని అంతా మహనీయుడు నందమూరి తారక రామారావు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం పి టి సి పర్వత వర్ధిని అరుగోలు బజారు పసల వెంకటరాజు చిక్కాల ఆంజనేయులు మోషే దుర్గారావు వేణు దల్లి శ్రీను ముళ్లపూడి భీమరాజు నందమూరి రాజేష్ పటాన్ నాన్న కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఏరియా ఆస్పత్రిలో పాలు పళ్ళు పంపిణీ

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు అనంతరం ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టౌను అధ్యక్షులు షేక్ ముస్తాఫా సీనియర్ నాయకులు పెనుమర్తి రామ్ కుమార్ చెరుకూరి శ్రీధర్ కో ఆప్షన్ సభ్యులు షేక్ యాకోబ్ కార్యకర్తలు టిడిపి నాయకులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే శ్రీనివాసపురం పంగిడిగూడెం వేగవరం గురవయ్య గూడెం టెక్కి వారి గూడెం నిమ్మలగూడెం కేతవరం దేవులపల్లి తాడువాయి ఈ పోలవరం తిరుమలాపురం పేరంపేట నాగుల గూడెం గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ 1000 రూపాయలు ఉన్న పెన్షన్ ని రెండు వేల రూపాయలు పెంచి అందరూ బాగుండాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అనుకూలంగా ప్రవేశపెడుతున్నారని ప్రజల కష్టాలు తెలుసుకునే వ్యక్తి ఒక్క నారా చంద్రబాబు నాయుడు గారిని అన్నారు ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని ఎన్టీఆర్కి నివాళులర్పించారు.

బిక్కవోలులో..

బిక్కవోలులో దివంగత పూర్వపు ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం మెంబర్ దేవానందారెడ్డి, ఎంపీపీ వేణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, దిశ కమిటీ మెంబర్ సూరారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అబ్బాయి, బిక్కవోలు గ్రామ అభవృద్ధి కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కరపలో భారీ రక్తదాన శిబిరం





తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నేషనల్ ఫ్రాంట్ మాజీ చైర్మన్, దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కరప లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ బ్లడ్ బ్యాంకు వైద్యులు ఈ రక్త సేకరణ చేసారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి ఆనంతలక్ష్మి సత్తిబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కాకినాడ రూరల్, కరప ప్రాంతాలకు చెందిన రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరానికి భారీ స్పందన లభించింది.. కరప లో ఇంత భారీ ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి .ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు స్వయంగా రక్తదాతలను అభినందించారు. రక్తదానం ప్రాణంతో సమానం అని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, సేవా మిత్రా ఏరియా కోఆర్డినేటర్ డి హెచ్ వి సాంబశివరావు, తెలుగు యువత నాయకుడు పిల్లి కృష్ణ కళ్యాణ్ పర్యవేక్షించారు.రోటరీకి చెందిన డాక్టర్ బి కామరాజు బృందం రక్తాన్ని సేకరించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ మెగా రక్తదాన శిబిరం కొనసాగింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్తిబాబు వెల్లడించారు. కాగా తాతీలు 80 వ సారి, సాంబశివరావు 31వ సారి రక్తదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు బుంగా సింహాద్రి, మట్ట ప్రకాష్ గౌడ్ ,ఐ బి వెంకట్రావు, వెంకట్రావ్,చుండ్రు వెంకన్నారాయ్ చౌదరి, కోటగిరి మహేంద్ర బాబు, గొల్లపల్లి బుజ్జి, చాట్రా ఇమానుయేల్, సత్తిబాబు ఎస్ ఐ జి ఏ రాజు, రెండు మండలాలకు చెందిన నాయకులు, ఎండివో నోరి కామశాస్త్రి, తాసిల్దార్ బీ శ్రీదేవి, జే ఈ కాంచన తదితరులు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురంలో..



ఏలేశ్వరంలో..





జీలుగుమిల్లిలో..



కడియంలో..







జంగారెడ్డిగూడెం రూరల్లో..

20 నుండి శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ జాతర మహోత్సవాలు

కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : గునుపూడి గ్రామదేవతగా వెదజల్లుతున్న గునుపూడి ఆడపడుచుగా కోర్కెలు తీర్చే అమ్మ గా సంక్రాంతి నెలలో నిర్వహించే శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ జాతర మహోత్సవాలు ఈ నెల 20 వ తేదీనుండి ప్రారంభం అవుతుంది అని రజక యూత్ అసోయేషన్ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 20 నుండి 27 వరకు అమ్మవారి జాతర మహోత్సవాలు జరుగుతాయని ఈ జాతర మహోత్సవాలు ల్లో వందలాది మంది కళాకారులు పాల్గొన్నారని సంక్రాంతి తర్వాత జరిగే జాతర కోసం అందరూ ఎదురుచూస్తుంటారని ఈ వారం రోజుల పాటు గునుపూడి గ్రామ మంతా పండగ వాతావరణం ఉంటుందని అంగరంగ వైభవంగా నిర్వహించే జాతరకు దాతల సహకారం అలాగే గునుపూడి గ్రామ పెద్దలు నాయకులు అధినాయకులు వేలాది మంది భక్తులు సహకారంతో ఈ జాతర మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ట్రాఫిక్ ఎస్ఐ నరేంద్ర

కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో సంక్రాంతి సంబరాలు ముగిసిన సందర్భంగా వారి వారి గమ్యాన్ని చేరడానికి ఆటో బస్ స్టాండ్ లు ఇటు రైల్వే స్టేషన్లులు కిక్కిరిసి పోయినవి .అటు వాహనాల ట్రాఫిక్ తో హడావిడి ఏర్పడింది. ఈ నేపథ్యంలో భీమవరం స్థానిక బుధ వారం మార్కెట్‌లో ట్రాఫిక్ ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారి పై ద్విచక్ర వాహనాలు కార్లు. పెద్ద వాహనాలు తానికిలు నిర్వహించారు .మద్యం మత్తులో వాహనాలు నడిపే వారి పై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ నరేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఉన్నత అధికారులు నరసాపురం డి.ఎస్.పి ప్రభాకర్ బాబు.1 పోలీస్ స్టేషన్ సీఐ.పి.చంద్రశేఖర్ .ఆదేశాలు మేరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పలు కేసులు నమోదు చేసమని . సంక్రాతి పండుగ సందర్భంగా యువత మద్యం మత్తులో వాహనాలు స్పీడుగా నడపడం వల్ల అనేక యాక్సిడెంట్స్ అవుతున్నయి యని చాలామంది యాక్సిడెంట్స్ ల్లో చాలామంది అమూల్య మైన ప్రాణాలు కోల్పోతున్నెయని .అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే టప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించరు. తమ తమ వాహనాలు నడిపే టప్పు డు బండి రికార్డ్స్ దగ్గర పెట్టుకోవాలని లేకపోతే ఫైన్ తప్పవని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



మోసపోయా..



దక్షిణాది నుండి బాలీవుడ్‌కు వెళ్లి చిన్నా చితకా సినిమాలతో మెల్ల మెల్లగా స్టార్ హీరోల సినిమాల్లో పెద్ద సినిమాల్లో నటిస్తూ వస్తోంది. తాజాగా ఈ అమ్మడికి బాలీవుడ్‌లో గట్టి షాక్ తలిగింది. గత నవంబర్‌లో ఈమె ఒక సినిమాకు కమిట్ అయ్యింది. ఆ సినిమాకు డేట్లు కేటాయించే ఉద్దేశ్యంతో మరే సినిమాను కూడా ఒప్పుకోలేదట. అయితే ఇప్పుడు ఆ సినిమా నుండి తాప్సిని తొలగించడంతో గగ్గోలు పెడుతోంది. మీడియా ముందుకు వచ్చి మరీ తనకు అన్యాయం జరిగిందని తనను మోసగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాప్సిని దర్శకుడు ముదాసర్ అలీ నవంబర్ లో 'పతీ పత్ని ఔర్ ఓ' అనే సినిమా రీమేక్ కోసం సంప్రదించాడట. 1978లో వచ్చిన ఆ సినిమా అప్పట్లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో రీమేక్‌కు వెంటనే తాప్సి ఓకే చెప్పింది. షూటింగ్ ప్రారంభంకు కాస్త సమయం పడుతుందని దర్శకుడు ముదాసర్ చెప్పాడట. తాప్సి కూడా అప్పటి వరకు తన కమిట్ మెంట్స్‌ను పూర్తి చేస్తానని దర్శకుడితో చెప్పిందట. తాప్సికి దర్శకుడు ముదాసర్ కథ చెప్పిన సమయంలో నిర్మాతలు కూడా అక్కడే ఉన్నారట. అంతా మాట్లాడుకున్న తర్వాత ఇప్పుడు తనను సినిమా నుండి తొలగించి నట్లుగా వేరే వారి ద్వారా తెలిసింది. తనకు ఇప్పటికి కూడా దర్శకుడు కాని – నిర్మాతలు కాని చెప్పలేదని వారి వల్ల తాను చాలా లాస్ అయ్యానంటూ ఆగ్రహంతో మీడియా ముందుకు వచ్చి తన ఆవేదనను చెప్పుకొచ్చింది. ఎందుకు తప్పించారని ప్రశ్నించగా దర్శకుడు కాని నిర్మాతలు కాని నాకు ఇప్పటి వరకు సరైన సమాధానం కూడా ఇవ్వలేదని తాప్సి అంటోంది. ఎలాంటి కారణం లేకుండానే నన్ను ఎందుకు పక్కకు పెట్టారో వారే చెప్పాలంటూ తాప్సి వ్యాఖ్యలు చేసింది. అయితే బాలీవుడ్ వర్గాల్లో మాత్రం తాప్సి ఎక్కువ పారితోషికం డిమాండ్ చేసిన కారణంగా పక్కకు పెట్టి ఉంటారనే టాక్ వినిపిస్తుంది. మొత్తానికి తాప్సికి మాత్రం ఇదో పెద్ద ఎదురు దెబ్బగా చెప్పుకోవచ్చు.

మళ్ళీ మెగాస్టార్‌తో..

సైరా సినిమాలో ప్రస్తుతం మెగాస్టార్ ఫుల్ బిజీగా ఉన్నాడు. మొన్న సంక్రాంతికి కూడా ఎలాంటి రెస్ట్ తీసుకోకుండా సైరా షూటింగ్లో పాల్గొన్నాడు. ఆగస్ట్ నాటికి రిలీజ్ చేయాలంటే ఏప్రిల్ నాటికి మూవీని కంప్లీట్ చెయ్యాలి. అందుకే రాత్రింబవళ్లు కష్టపడుతున్నాడు. ఇందులో మెగాస్టార్ సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుంది. సైరా మూవీ తర్వాత.. కొరటాల శివ సినిమా స్టార్ట్ చేస్తాడు మెగాస్టార్. ఈ సినిమాకు సంబంధించి కథ కథనాలు పూర్తయ్యాయి కానీ హీరోయిన్ మాత్రం ఫైనల్ అవ్వలేదు. ముందుగా కాజల్ అగర్వాల్ ని అనుకున్నారు కానీ.. కాజల్ ఆల్ రెడీ ఖైదీ నెంబర్ 150లో నటించింది. ఆ తర్వాతి ఆప్షన్ శృతిహాసన్. కమల్ హాసన్ – చిరంజీవి ఇద్దరూ సమకాలీనులు. కమల్ కూతురు పక్కన స్టెప్పులేస్తే తన పెద్దరికానికి అర్థం ఉండదని మెగాస్టార్ భావన. అందుకే.. ఆల్ రెడీ సైరాలో నటిస్తున్న నయనతారకే అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట. ప్రస్తుతానికి చర్చలు జరుగుతున్నాయని – ఇంకా ఫైనల్ కాలేదని కొణిదెల ప్రొడక్షన్స్ చెప్తోంది. మరి కొరటాల నయనతారే ఫిక్స్ అవుతారా లేదా కాజల్కే కమిట్ అవుతారా.. వెయిట్ అండ్ సీ.



టకీలా తాగడం సరదా



ఈ మధ్యనే కోరుకున్న వ్యక్తి ని పెళ్లి చేసుకున్న బాలీవుడ్ హాట్ బ్యూటీ ప్రియాంక.. ప్రస్తుతం తన మ్యారేజ్ లైఫ్ ను ఫుల్ గా ఎంజాయ్ చేస్తుంది. అయితే ఈ భామకు టకీలా తాగడం బాగా సరదట.. ఈ విషయాన్నీ స్వయంగా ఆమెనే ఒప్పుకోవడం కాదు లైవ్ లో ఏమాత్రం ఆలోచించ కుండా టక్కున మింగి మూతి తోద్చుకుంది. పెళ్లి తర్వాత మొదటిసారి ఓ టీవీ లైవ్ షో ఎలెన్ డిజేనర్స్ షోలో పాల్గొంది. ఈ షో లో ప్రియాంక ను మీరు రెగ్యులర్ గా పుచ్చుకునే పానీయమేది? అని హోస్ట్ ప్రశ్నిస్తే.. రెడ్ వైన్ అంటూ టకీమని ఏమాత్రం తడుముకోకుండా ఒప్పేసుకుంది. ఇండియన్ల ఫేవరెట్ పానీయం రెడ్ వైన్ అని చెప్పేయడమే కాదు లైవ్ లోనే తాగేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

19 నుండి క్రీస్తు కృతజ్ఞతా పండుగలు

– హాజరు కానున్న అంతర్ రాష్ట్ర సువార్తీకులు బ్రదర్ అనిల్ కుమార్





కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : గత 25 ఏళ్లుగా క్రీస్తు సేవలో ఎంతో మందిని రక్షణ మార్గంలో నడిపిస్తూ, దేవుని సేవ చేస్తున్నామని సీ బీ ఎం చర్చ్ వ్యవస్థాపకులు, జిల్లా పాస్ట ర్స్ ఫెలో షిప్ సంయుక్త కార్యదర్శి రేవబీ డా ఎం ఎ వి ప్రసాద రాజు అన్నారు. గురువారం ఉదయం ఆకివీడు బై పాస్ రోడ్డు వద్ద గల హెూలీ టెంపుల్ నందు ఈ నెల 19,20,21 తేదీలలో జరిగే కృతజ్ఞతా పండుగల కరపత్రం, భీమవరం, కాళ్ళ, ఉండి, ఆకివీడు, పాలకోడేరు, మండలాల పాస్టర్స్ తో కలిసి ప్రసాద్ రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవ: డా ఎం ప్రసాద్ రాజు మాట్లాడుతూ1994 లో దేవుని పిలుపు మేరకు, ప్రభుత్వ ఉద్యోగం వదిలి క్రీస్తు సేవలో ఉన్నానన్నారు. గత 25 ఏళ్లుగా ప్రభువు తన సేవలో నన్ను వాడుకున్నందుకు, కృతజ్ఞతగా హెూలీ టెంపుల్ ఆవరణలో మూడు రోజులు పండుగలు జరుపుకుంటున్నామన్నారు. ఈ పండుగలకు ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ సువార్త ప్రసంగికులు బ్రదర్ అనిల్ కుమార్, రాష్ట్ర పాస్టర్స్ ఫెలో షిప్ అద్యక్షులు జాన్ సన్ మేదిడి, హాజరౌతారన్నరు. 19 తేదీ సాయంత్రం 6 గంటలకు బ్రదర్ అనిల్ కుమార్ ప్రసంగం వుంటుందన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ప్రార్ధన కార్యక్రమం వుంటుందన్నారు. ఈ పండుగలకు భీమవరం జోన్ నుండి అధిక సంఖ్యలో పాస్టర్స్, ప్రజలు హజ రౌతారన్నారు. విలేఖరుల సమావేశంలో ఎం సీ రత్న కుమార్, రేవ: దానియల్ మార్క్ (ఉండి), ఆకివీడు మండల పాస్టర్స్ ఫెలో షిప్ అద్యక్షులు ఇస్సాకు, కార్య దర్శి జ్ఞానప్రకాష్ (ఆకివీడు), ఎస్ ఎం భందా (ఉండి), శ్యామ్ బాబు (పాలకోడేరు), డానియల్ నికోలస్ (కాళ్ళ), కృపా దాస్, ఓగిరాల ఏలీయా (ఆకివీడు), ఆరోన్, పాస్టర్ జోన్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడించిన మీసేవా నిర్వాహకులు

– తమ సమస్యలను పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన

– ఇబ్బందులకు గురవుతున్న వినియోగదారులు



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : మీసేవాకేంద్రాలు నిర్వాహకులకు అవసరమైన జీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. మండలంలో అన్ని మీసేవా కేంద్రాలు ఆపరేటర్లు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సుమారు 3 గంటల పాటు మోకాళ్లపై నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులతో ఏర్పాటు చేసిన మీసేవా కేంద్రాలు నుంచి వచ్చే కమిషన్ వడ్డీకి కూడా సరిపోవడం లేదని వారు వాపోయారు. ప్రారంభంలో కమిషన్ సక్రమంగా ఉండగా క్రమేపీ మీసేవా కేంద్రాల ద్వారా వసూలు చేసిన ఋణంలో 99శాతం వరకూ ప్రభుత్వానికి చెల్లించవలసి వస్తుందని దీనితో నిర్వహణ కష్టంగా మారిందన్నారు. అలాగే కేంద్రాలకు విద్యుత్ బిల్లులు, ఇంట ర్నెట్ బిల్లులలో రాయితి కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తమ న్యాయపరమైన కోర్కెలు పరిష్కరించే వరకూ సమ్మెను కొనసాగిస్తామన్నారు. తహశీల్దార్ రవీంద్ర వెంటనే మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విన్నపించుకున్నారు. చంద్రబాబు వెంటనే మా సమస్యలు పరిష్కారం చేసే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కొత్తగా ప్రభుత్వం మనసేవా కేంద్రాల పేరుతో అడ్డగోలుగా ఇచ్చే విధానాన్ని నిలుపుదలను ప్రభుత్వం మనుకోవలన్నారు. ఈకార్యక్రమంలో రాయుడు, లక్ష్మీ రాజు, కృష్ణారావు, కాశీవిశ్వనాధం, నాగేశ్వరరావు, సాల్మన్ రాజు, గుండ్రా ప్రసాద్, ఏనుగు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

గంగనాపల్లిలో ఎన్టీఆర్‌కు నివాళి




కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి గ్రామంలో ముమ్మిడి రాజబాబు యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజబాబు యూత్ సభ్యులు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేసి గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ మహెూన్నత వ్యక్తి అని వారు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కరప మండలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారని దానికి స్వచ్ఛందంగా అందరం వెళ్తున్నాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సువర్ణ రాజు, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు టిడిపి టిక్కెట్ రేసులో మోహన్ మాస్టారు



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు నల్లి మోహనరావు (మోహన్ మాస్టారు) రాజోలు ఎస్.సి రిజర్వుడు శాసనసభ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. విద్యార్ధి దశ నుండి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన మోహనరావు ఉపాధ్యాయునిగా విధి నిర్వహణలో ఉంటూనే సామాజిక కార్యకలాపాల ద్వారా రాజోలు ప్రాంత ప్రజలకు సుపరిచితుడయ్యారు. ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యుటిఎఫ్)లో చేరి ఉద్యమ నాయకుడిగా ఎదిగారు. రాజోలు ప్రాంత యుటిఎఫ్ అధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా క్రియాశీలక పాత్ర పోషించారు. ఎపి ఎన్‌జివోస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ఛైర్మన్‌గా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికే కాకుండా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో సంప్రదిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన మోహనరావుకు తెలుగుదేశం పార్టీ అన్నా, పార్టీ వ్యవస్థాపకులు, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నా విపరీతమైన అభిమానం. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమ విధానం పట్ల కూడా మోహనరావు ఆకర్షితులయ్యారు. తెదేపా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంలో మోహన్ మాస్టారు నిరంతరం కృషి చేసే వారు. 26 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల యూనియన్ నాయకుడిగా పని చేసి మోహన్ మాస్టారుగా పేరు పొందిన ఆయన 2010 ఏప్రిల్ 19వ తేదీన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి తెదేపా ముఖ్యులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, ఎ.వి. సూర్యనారాయణరాజు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గొల్లపల్లి సూర్యారావు, రెడ్డి సుబ్రహ్మణ్యం తదితర ప్రముఖుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుండి తెదేపా పార్టీ విధానాలు, ప్రభుత్వ విజయాలపై తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. రాజోలు నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుండి ప్రతీ ఒక్కరితో సన్నిహిత సంబంధాలు ఉన్న మోహన్ మాస్టారు తన సన్నిహితుల సూచన మేరకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ ముఖ్యులందరినీ కలిసి తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

పేదలకు ఆపన్న హస్తం.. సీఎం సహాయనిధి : ఆర్ఎస్



కోస్తా ఎన్ కౌంటర్, కొత్తపేట : పేదలకు ఆపన్న హస్తంలా సీ. ఎం సహాయనిది ఎంతో మేలుచేకూరుస్తుందని శాసనమండలి ఇంచార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం కొత్తపేట లో ఆయన స్వగృహం నందు సీ. ఎం సహాయనిది నుండి విడుదలైన 2లక్షల 32 వేల560 రూపాయలు చెక్కులను ఆరుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలకు ఈ సీ.ఎం సహాయనిది ద్వారా లబ్ది చేకూరుతుందని అన్నారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట మండలం వాడపాలెం కు చెందిన చోడపనీడి నాగదేవి 20910/- రూ వాడపాలెం కు చెందిన గొల్లపల్లి సరోజిని కు 36650/- రూ ఆత్రేయపురం కు చెందిన బొక్క సత్యవతి కు 80,000/- రూ,నార్కెడిమిల్లి కు చెందిన యడ్ల లక్ష్మీ కు 30,000 రూ,ఆత్రేయపురం కు చెందిన పేపకాయల లక్ష్మి కు 40,000/- రూ ఆలమూరు కు చిన్నగంటి లక్ష్మి కు 25,000/రూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు వెంకట సత్తిబాబు గుత్తుల పట్టాభిరాంబాబు సయ్యపరాజు రామకృష్ణంరాజు నల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్‌కు నివాళి



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : అన్నివర్గాల అభ్యున్నతికి పాటు పడిన పాటు మహనీయుడు ఎన్టీఆర్ అని చీడిగ మాజీ సర్పంచ్ పితాని అప్పన్న అన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలం చీడిగ వంతెన వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చేయూత నిచ్చి అధికారం కట్టబెట్టిన ఘనత ఎన్టీ ఆర్ కు చెందుతుందని అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఆయన గుర్తుండిపోతారని చెప్పారు. తెలుగువారందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20